KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప

బుధవారం 15 ఏప్రిల్ 2026




# అత్యున్నత రాజ్యాంగం అంబేద్కర్ ఘనతే

**- ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు**



**చిత్తూరు, ఏప్రిల్ 14 (మనసులో మాట):** ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ రూపొందడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే మురళీమోహన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ.. "రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 నుంచి 19 వరకు పౌరులందరికీ సమాన హక్కులు, విధివిధానాలను అంబేద్కర్ స్పష్టంగా రూపొందించారు. తరతరాలుగా చదువుకు దూరమైన వర్గాల కోసం ఆయన కల్పించిన రిజర్వేషన్లు అనన్యసామాన్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళితులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలి" అని పిలుపునిచ్చారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ... సుమారు 75 ఏళ్ల క్రితమే భవిష్యత్తును ఆలోచించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం ఆయన దార్శనికతకు నిదర్శనమన్నారు. విద్యార్థులు అంబేద్కర్ రాసిన పుస్తకాలను చదివి, ఆయన చూపిన బాటలో నడవాలని కోరారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ, సమానత్వం, స్వేచ్ఛ కోసం పోరాడిన అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 47 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు 'పీఎం అజయ్ - ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ' కింద రూ. 47 లక్షల విలువైన చెక్కును అతిథులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, డీఆర్వో మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డీఆర్డీఏ పీడీ శ్రీదేవి, మాల కార్పొరేషన్ డైరెక్టర్లు యుగంధర్, బాబు, డీవీఎంసీ సభ్యులు రాజ్ కుమార్, ధనశేఖర్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే అమర్**

**పలమనేరు ఏప్రిల్ 14 ( మనసులో మాట) :** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పలమనేరులో మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేటి యువత ఆయనలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, ఎస్సీ సెల్ - మిగతా వార్త 2లో



## ఐపీఎల్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

**- మరో ఐదుగురు పరారీ**

**చిత్తూరు, ఏప్రిల్ 14 (మనసులో మాట):** ఐపీఎల్ బెట్టింగ్ కు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని... మరో ఐదుగురు పరారీ అయ్యారని చిత్తూరు రెండవ పట్టణ సీఐ నెట్టి కంఠయ్య తెలిపారు. సోమవారం రాత్రి బెట్టింగ్ నిర్వహిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. సీఐ నెట్టి కంఠయ్య తెలిపిన వివరాల మేరకు... చిత్తూరు నగరం బెంగళూరు-చెన్నై హైవే సర్వీస్ రోడ్డులోని మూసివేసిన శృతి మిల్క్ డైరీ సమీపంలో బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం అందిందన్నారు. దీంతో ఎస్ఐ రమేష్ బాబు, సిబ్బంది ఆకస్మికంగా దాడి చేశారని... పోలీసులను చూసి తప్పించుకోబోయిన ఐదుగురు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారన్నారు. నిందితులపై బీఎన్ఎస్, ఏపీ గేమింగ్ యాక్ట్, ఐటీ చట్టం కింద కేసులు నమోదు- మిగతా వార్త 4లో

## ఒకే న్యాయం ఒకే చట్టం రాజ్యాంగం తోనే

**- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

మిగతా 4



## పలమనేరులో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

**పలమనేరు ఏప్రిల్ 14( మనసులో మాట):** ఏప్రిల్ 14 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతున్న "అగ్నిమాపక వారోత్సవాల". ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఉత్తర్వుల మేరకు, చిత్తూరు జిల్లా అగ్నిమాపక అధికారి సి. పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో, పలమనేరు అగ్నిమాపక కేంద్ర పరిధిలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయి. ఈ ఏడాది నినాదం: "సురక్షిత పాఠశాలలు, సురక్షితమైన ఆసుపత్రులు, అగ్ని మాపక భద్రతపై స్పృహ ఉన్న సమాజం మంటలను నివారించడానికి కలిసి పనిచేస్తాయి."వారోత్సవాల కార్యక్రమ



- మిగతా వార్త 2లో



## బాబా సాహెబ్ కు కాకాణి ఘన నివాళి

మిగతా 4



## అంబేద్కర్ ఆశయ సాధనాలకు పాటుపడాలి

**వైయస్సార్సీపి రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి**

**ధర్మవరం ఏప్రిల్ 14 (మనసులో మాట)..** అంబేద్కర్ ఆశయ సాధనాలకు అందరూ పాటుపడాలని వైఎస్ఆర్పిపి మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద గల విగ్రహానికి చందమూరి నారాయణరెడ్డి తో పాటు వైయస్సార్సీపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ వైస్ చైర్మన్ లు, మాజీ చైర్మన్ కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, న్యాయ కోవిదుడు, రాజా నీతిజ్ఞుడు, రాజ్యాంగ ప్రదాత, ప్రగాఢ దేశభక్తుడు అంబేద్కర్ అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికై అందరూ ఐక్యంగా ఉన్నప్పుడు పరిష్కారం అవుతుందని తెలిపారు. అనంతరం వైయస్సార్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వారు వివరించారు. అంబేద్కర్ కలలను నిజం చేయాలని తెలిపారు. అసమానతలు లేని సమాజాన్ని సాధించుకుంటేనే సామాజిక న్యాయం సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రపు శ్రీనివాసరెడ్డి, గజ్జల శివ, పురుషోత్తం రెడ్డి, దేవరకొండ రమేష్ ,చౌడయ్య ,బొమ్మన, సుభాన్ భాష, మేడాపురం వెంకటేష్, చాంద్ బాషా తో పాటు అధిక సంఖ్యలో వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి చేశామన్నారు. అరెస్టయిన వారిలో విక్రం రెడ్డి (30), కె.వినోద్ కుమార్ ఏ ట్రైలర్ వినోద్ (39), రిజ్వాన్ (34), వంశీ కృష్ణ (34), అనీష్ అహ్మద్ (30) ఉన్నారన్నారు. ఇక వినోద్, ఐశ్వర్య, మణికంఠ, వేణు, భరత్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని ఆయన తెలిపారు. బెట్టింగ్‌ల వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీఐ సూచించారు. ఎక్కడైనా బెట్టింగ్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 112 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

## పలమనేరులో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

- మొదటి పేజీ తరువాయి ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 14: అమరవీరుల స్మారకోత్సవం. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన సోనీ ఎస్ కుమార్ (కేరళ), దుంగర్ సింగ్ (ఉత్తరాఖండ్) ఇతర సిబ్బందికి నివాళులర్పించి, 2 నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా పలమనేరు అర్బన్ సిఐ కె. మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అగ్నిమాపక సిబ్బంది గౌరవ వందనం స్వీకరించినారు. అమరవీరులకు పూలతో నివాళులను అర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పి.మనోగరన్, అగ్నిమాపక కేంద్రాధికారి, కె. మోహన్ రెడ్డి,అగ్నిమాపక సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- మొదటి పేజీ తరువాయి నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, నాయకులు కుట్టి,గిరిబాబు,సుబ్రహ్మణ్యం గౌడ్, చిన్ని, ఖాజా,బిఆర్పి కుమార్, పర్వీన్, చిన్ని,పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, వెంకటముని రెడ్డి, గంగవరం నాయకులు సోమశేఖర్ గౌడ్, పల్లె రుమలు అమరనాథ రెడ్డి, రవి,గిరిధర్ గోపాల్, అరుణ్

# ఒకే న్యాయం ఒకే చట్టం రాజ్యాంగం తోనే

**- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**నెల్లూరు, పలమనేరు ఏప్రిల్ 14 (మనసులో మాట):** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నెల్లూరు వీఆర్సీ సెంటర్ లోని విగ్రహంతో పాటు టీడీపీ జిల్లా కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని కోటీశ్వరుడైనా, నిరుపేద అయినా ఒకే న్యాయం, ఒకే చట్టం..డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగంతోనే ఇది సాధ్యమైందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్టు ప్రపంచంలో భారతదేశం ప్రముఖ స్థాయిలో ఉండటానికి కారణం కూడా మన రాజ్యాంగమే అన్నారు.ప్రతి ఒక్కరూ




గౌరవంగా జీవించే పరిస్థితి కల్పించారు.ప్రతి ఒక్కరి హక్కులను రాజ్యాంగం కాపాడుతుందన్నారు .ఇంకా పేదరికంలో మగ్గిపోతున్న వారి జీవితాల్లో మార్పు రావాలని..డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కోరుకుంటున్నాను పేదల అభ్యున్నతి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజీ లేని ప్రయత్నం చేయాలి..అవసరమైతే కొత్త చట్టాలు రూపొందించాలి..ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.సమాజంలో ఇప్పటికీ బీసీలు, దళితులు, గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారు. వారికే చెందాల్సిన ఆస్తులు, భూములు దోపిడీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, డాక్టర్ జెడ్ శివప్రసాద్, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రూప్ కుమార్ యాదవ్, జెన్ని రమణయ్య, పనబాక భూలక్ష్మి, మాతంగి కృష్ణ, ఎల్.సీ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**

**ధర్మవరం ఏప్రిల్ 14 (మనసులో మాట)..** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ములుగు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తామని, కేంద్ర ప్రభుత్వం రాజకీయ స్వలాభాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




రచించిన రాజ్యాంగాన్ని కాలరాస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు అని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మనమంతా ఐక్యతగా పోరాడాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,సహాయ కార్యదర్శులు ఎర్రంశెట్టిరమణ, శ్రీనివాసులు,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, పట్టణ నాయకులు,శ్రీధర్, ఆదినారాయణ శ్రీనివాసులు, మహిళా సమాఖ్య లలితమ్మ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ కు కాకాణి ఘన నివాళి

**సర్వేపల్లి /వెంకటాచలం ఏప్రిల్ 14వ (మనసులో మాట)..** శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు"డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా శాసన మండలి సభ్యులు మేరీగ మురళి ధర్ ,సూళ్లూరుపేట



మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య గారు,ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేక పాటి విక్రమ్ రెడ్డి , రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి , ఉదయగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ,వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, సమానత్వం, కోసం పోరాడిన మహానేత బి.ఆర్. అంబేద్కర్ అని తెలిపారు.సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించిన మహోన్నత నేత అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ గారి జయంతిని దేశవ్యాప్తంగా 'సమానత్వ దినోత్సవం' (Equality Day) గా జరుపుకుంటున్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది.ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా ఉండి, ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేశారు.అంబేద్కర్ 64 సబ్జెక్టుల్లో పట్టు సాధించి, 9 భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన అరుదైన మేధావి. "బోధించు, సమీకరించు, పోరాడు" అనే ఆయన నినాదం నేటి యువతకు నిరంతర స్ఫూర్తిదాయక అన్నారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎంతోమంది ముఖ్యమంత్రులు పనిచేసినా , మహనీయుడు అంబేద్కర్ ఆశయ సాధన దిశగా అడుగులు వేసిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ నడిబొడ్డున సామాజిక న్యాయ శిల్పం పేరిట, 125 అడుగుల బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది రాజ్యాంగబద్ధంగా బడుగు, బలహీన వర్గాలకు, రాజకీయ అవకాశం కల్పించడమే కాకుండా, రిజర్వేషన్లకు అతీతంగా మరి ఎంతో మందికి రాజకీయ అవకాశం కల్పించి, సామాన్యుడు, బీద, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు, రాజ్యాధికారం వైపు అడుగులు వేసే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న చొరవ భావితరాలకు ఆదర్శం. మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చిత్తశుద్ధితో పనిచేస్తామని మరొక్కసారి ప్రతినభూనుతున్నా మన్నారు.



# కోలమాసనపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


**పలమనేరు ఏప్రిల్ 14( మనసులో మాట):** పలమనేరు రూరల్ మండలంలోని కొలమాసనపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షురాలు మంజుల రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లిపట్ల రోడ్డు కూడలి వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా పేలుస్తూ, జై భీమ్ నినాదాలతో అట్టహాసంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. బేలుపల్లి క్రాస్ నుండి గొల్లపల్లి వరకూ అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గణేష్, మాజీ సర్పంచ్లు సెల్వరాజ్, హేమ సుందరం, శేఖర్, నరేష్ రెడ్డి, జగదీష్, వినోద్, వెంకటేష్, దేవేంద్ర, సునీల్, దయ, రేవంత్, మునిరత్నం, బాబు, గుణ,తదితరులు పాల్గొన్నారు.

## కొలమాసనపల్లిలో పేకాట రాయుళ్ళు అరెస్టు



పలమనేరు ఏప్రిల్ 14 ( మనసులో మాట): పలమనేరు రూరల్ మండలం లోని కోలమాసనపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతు న్నారని సమాచారం పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి కి వచ్చిన సమాచారం మేరకు మంగళవారం వారి ఆదేశాల మేరకు 4.00 పీఎం గంటలకు అర్బన్ ఎస్సై లోకేష్ రెడ్డి, వారి సిబ్బందితో కలిసి కోలమాసనపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న 8 మందిలో 5 మందిని పట్టుకోగా ముగ్గురు పరారైనారు. పట్టుకున్న వారి దగ్గర నుంచి 52 పేక ముక్కలు, 50,310/- రూపాయలను స్వాధీనం చేసుకుని పేకాట ఆడిన 8 మంది పైన పలమనేరు అర్బన్ పిఎస్ నందు సి ఆర్ : నెంబర్ 76/2026 యు / ఎస్ 9(1) అఫ్ గేమింగ్ యాక్ట్ గా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ఉరుసు మహోత్సవానికి లక్ష రూపాయలు విరాళం అందచేసి తన ఉదారతను చాటుకున్నారు మురుగన్..



పలమనేరు ఏప్రిల్ 14( మనసులో మాట) : పట్టణ సమీపంలోని గంటా ఊరు బీసీ కాలనీ శ్రీశ్రీశ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ సేవారత్న, స్వర్ణనంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ తన ఉదారతను చాటుకున్నారు. ఈ నెలలో జరగనున్న గంధం ఉరుసు మహోత్సవంకు విచ్చేయాలని నిర్వాహకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమందిగా ప్రజలు తరలి వస్తారని వారందరికీ భోజనం ఏర్పాట్లు సైతం తాము కల్పిస్తున్నామని తెలుపగా వెంటనే మురుగన్ లక్ష రూపాయలు తన వంతు సహాయంగా విరాళం అందజేస్తున్నానని వారికి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.... కుల మతాలకు అతీతంగా సేవరత్న డాక్టర్ మురుగన్ చేస్తున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయి. మాకు ఆయన చేసిన ఈ సహాయానికి వేల నమస్కారాలు తెలియజేస్తున్నాము. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరారు. డాక్టర్ మురుగన్ మాట్లాడుతూ... దైవ కార్యక్రమానికి నన్ను పిలవడం నా అదృష్టం,సుమారు 78 సంవత్సరాలుగా జరుగుతున్న ఉరుసు మహోత్సవంలో నేను పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం ఆనందంగా ఉంది అంటూహర్షం వ్యక్తం చేశారు.

### వీఎస్‌యూలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి..

# రాజ్యాంగ విలువల పరిరక్షణ యువత బాధ్యత - వి సి

**సర్వేపల్లి /వెంకటాచలం ఏప్రిల్ 14 (మనసులో మాట)..** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ.. ఆధునిక భారత సమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆలోచనలు దిక్సూచి లాంటివని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన అలుపెరగని కృషి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపైనే ఉందని, విద్యార్థులు బాబాసాహెబ్ ఆశయాలను ఆచరణలో పెట్టి నవసమాజ నిర్మాణానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు.



ఘనంగా పుస్తకావిష్కరణ–

ఈ వేడుకల్లో భాగంగా విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన అధ్యాపకుడు డాక్టర్ ఎం. ఓబులపతి రచించిన ఆధునిక భారతదేశానికి డా.బి.ఆర్.అంబేద్కర్ సిద్ధాంతం మరియు పోరాటాల ఆవశ్యకత (Dr.B.R.Ambedkar Ideology and struggles need for modern india) అనే గ్రంథాన్ని వి సి ఆచార్య అల్లం శ్రీనివాసరావు లాంఛనంగా ఆవిష్కరించారు. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ సిద్ధాంతాల ఆవశ్యకతను, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఈ పుస్తకంలో రచయిత విశదీకరించిన తీరును వక్తలు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో వి ఎస్ యు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. హెచ్. విజయ,విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఆచార్య జి. విజయ ఆనంద కుమార్ బాబు,డాక్టర్ ఎం. హుసేనయ్య, డాక్టర్ జె. విజేత, డా శ్రీకన్య, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ సుజయ్ కుమార్ ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## - బీఎస్పీ నాయకులు

**ధర్మవరం, ఏప్రిల్ 14 (మనసులో మాట)..** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు ఘన నివాళులు అర్పించారు. బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుజన్ సమాజ్ పార్టీ 42వ వార్షికోత్సవం కూడా ఇదే రోజు జరగడం విశేషమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, భారత రాజ్యాంగ సూత్రాలను మేనిఫెస్టోగా తీసుకుని నడుస్తున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని పేర్కొన్నారు. అంబేద్కర్ మార్గంలో కాన్షిరాం, మాయావతి వంటి నాయకులు నడిచారని తెలిపారు.అంబేద్కర్ మహిళలకు ఓటు హక్కు, విద్య హక్కు కల్పించారని, ఆయన సమస్త ప్రజల కోసం పనిచేసిన మహానుభావుడని కొనియాడారు. కనీస వేతనాలు, పని గంటలు వంటి సాధారణ ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడని అభివర్ణించారు.అయితే అంబేద్కర్ పేరుతో రాజకీయాలు చేస్తున్న పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. జయంతి రోజున పూలమాలలు వేసి వెళ్లిపోవడం కాకుండా, ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించి అమలు చేయాలని హెచ్చరించారు.ధర్మవరం పట్టణంలో అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్నప్పటికీ, ఎలాంటి రాజకీయ సహకారం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ అంశంపై బీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అన్ని చోట్ల పోటీ చేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ కార్యదర్శి సాకే హరి, బత్తలపల్లి మండల అధ్యక్షులు నవీన్ కుమార్, నాయకులు సాకే విజయ్ కుమార్, బీఎస్పీ విద్యార్థి సంఘం నాయకుడు మంజుల నరేంద్ర, మారుతి, గంగాధర్ పెద్దన్న, దళిత సంఘం నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## - జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం ఏప్రిల్ 14 (మనసులో మాట)..** దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు, జనసేన నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగంతోనే ఎంతోమంది అత్యున్నత పదవులు అధిరోహించారని, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అనిర్వచమని వారు తెలిపారు. అంబేద్కర్ లేని భారతదేశాన్ని ఎప్పటికీ ఊహించలేము;; టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్:: అంబేద్కర్ లేని భారతదేశాన్ని ఎప్పటికీ ఊహించలేమని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ హైదరాబాదులోని తన నివాసంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించుకుని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత దేశంలో అనేక అసమానతలు ఉండేవని అవి మన దేశ ప్రగతికి ఆటంకంగా మారాయని తెలిపారు. అలాంటి సమయంలో దేశాన్ని ఎలా నడిపించాలో మార్గం చూపించాలన్న బాధ్యత అంబేద్కర్ పై పెట్టారని తెలిపారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో;; ధర్మవరం పట్టణంలోని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలు అనిర్వచమనియమని, వారి అడుగుజాడల్లో అందరూ ముందడుగు వేయాలని తెలిపారు. వారి ఆశయ సాధనాలకు అందరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, ఏప్రిల్ 14 (మనసులో మాట)ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు జీవితాంతం సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే దృఢ సంకల్పంతో ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి సమాన హక్కులు అందరికీ చేరేలా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలన్నారు. అలాగే, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలు సమాజంలో బలపడినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. అంబేద్కర్ గారి ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రతి తరానికి స్ఫూర్తినిచ్చేలా ఉంటాయని పేర్కొన్నారు.

## ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు



**ధర్మవరం ఏప్రిల్ 14 (మనసులో మాట)..** పట్టణంలోని సంజయ్ నగర్ లో అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు అగ్నిమాపక జిల్లా అధికారి, స్థానిక ధర్మవరం ఫైర్ ఆఫీసర్ నరసింహులు ఆదేశాల మేరకు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కూడా కమిషనర్ తో పాటు సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. తదుపరి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలంలో జాగ్రత్తలు పాటించాలని, ఎక్కడైనా ప్రమాదం జరిగితే ఫైర్ ఆఫీసుకు సమాచారాన్ని అందిస్తే తగిన న్యాయం, రక్షణ కలుగుతుందన్నారు. అగ్నిమాపక సేవలు గూర్చి వివరించారు. తదుపరి వారోత్సవాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజలకు కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ ఏడు రోజులు పాటు పట్టణంలోని బలుచోట్ల వారోత్సవాల యొక్క అవగాహన సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలపై కూడా అవగాహన సదస్సును నిర్వహిస్తూ నివారణ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా ఆగడాలపై ఎమ్మెల్యే ఆగ్రహం

### - గంటావూరు చెరువులో అక్రమాలపై స్థానికుల ఫిర్యాదు - ఎంతటి వారైనా ఉపేక్షించ వద్దని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు



**పలమనేరు ఏప్రిల్ 14 (మనసులో మాట ):** పలమనేరు లో రోజురోజుకు శృతి మించిపోతున్న మట్టి మాఫియా ఆగడాలపై ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని గంటాఊరు చెరువులో మట్టి మాఫియా అక్రమాలపై స్థానికులు ఎమ్మెల్యేలను మంగళవారం తెలుగుదేశం పార్టీలో కలిసి వినతి పత్రం అందజేశారు. చెరువులో భారీ ఎత్తున మట్టిని తోడేయడంతో పాటు పక్కనున్న స్మశానంలోనూ తవ్వకాలు జరుపుతున్నారని దీంతో స్మశాన స్థలం కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయని వారు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ మధ్యకాలంలో అక్రమార్కులు జరిపిన తవ్వకాలలో శవాలు సైతం బయటపడ్డాయని ఆవేదన వ్యక్తం. దీనిపై తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే వెంటనే ఇరిగేషన్,పోలీస్ అధికారులకు ఫోన్ చేసి వెంటనే మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ సీఐ మోహన్ రెడ్డిని తన కార్యాలయానికి పిలిపించుకొని మట్టి మాఫియా విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎంతటి వారైనా ఉపేక్షించవద్దు అంటూ సీఐకు సూచించారు. అదేవిధంగా ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువును పరిశీలించి సప్లై ఛానల్ ను గుర్తించాలని అదేవిధంగా చెరువు దురాక్రమణ కాకుండా చూడాలన్నారు. మరోవైపు గ్రామస్తులు సైతం మట్టి మాఫియాను అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించి చెరువును కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని వారికి ఆయన సూచించారు. ఎమ్మెల్యే దృష్టికి తమ సమస్యను తీసుకొచ్చిన వెంటనే స్పందించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆర్ వి బాలాజీ, ఆర్ బీ సీ కుట్టి, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, టెర్రకోట కళాకారుల సంఘం నాయకులు రామకృష్ణ, స్థానికులు దైవప్రసాద్, సారాయి చంద్ర,తో పాటు పలువురు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### - మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ



**పలమనేరు ఏప్రిల్ 14 మనసులో మాట):** పట్టణంలోని పద్మశ్రీ సర్కుల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి నాయకులు మాట్లాడుతూ విద్యతోనే విముక్తి సాధ్యమని ప్రపంచానికి చాటిచెప్పిన మహర్షి, సమాన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో పలమనేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఘన నివాళులు అర్పించారు. ఆయన చూపిన మార్గం సమానత్వం, న్యాయం వైపు సమాజాన్ని నడిపించే శాశ్వత దీపస్తంభంలా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయుడు, కేశవులు, నాగరాజ్, ప్రహల్లాద, చంద్రన్న, రఘునాథ్, కమల్, సోమచంద్రారెడ్డి, రవి, గిరి రాజారెడ్డి, కోదండరామయ్య, ముజ్జు, గోవిందస్వామి, రోజా, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే టీడీపీ పాలన - జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి



**చిత్తూరు, ఏప్రిల్ 14 (మనసులో మాట):** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు పనిచేస్తున్నారని టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షణ్ముగం రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ.. అక్షరాస్యతతోనే దేశ పురోభివృద్ధితో పాటు ఆర్థిక అసమానతలను తొలగించవచ్చునని నినదించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన బాటలో నడవడమే బాబాసాహెబ్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే ఏ.యస్. మనోహర్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, కోదండ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ పాల్గొన్నారు.

# చిగిచెర్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ధర్మవరం ఏప్రిల్ 14 (మనసులో మాట)** మండలంలోని చిగిచెర్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాలనీకి చెందిన అంబేద్కర్ యూత్ కలిసికట్టుగా గ్రామస్తులతో కలిసి లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అక్కడే కేక్ కట్ చేసి కాలనీ ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం పెద్ద ఎత్తున యువకులు గ్రామంలో బైక్ ర్యాలీ లో అంబేద్కర్ నినాదాలు చేస్తూ చేపట్టారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించి కాలనీ అభివృద్ధికి పాటుపడదామని వక్తలు ప్రసంగించారు. విద్యతోనే ప్రతి ఒక్కరి జీవితాలు మెరుగుపడతాయని కావున తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనరసింహులు, శ్రావణ్, శ్రీకాంత్, బద్రి, నరేంద్ర, సతీష్, పవన్, ఓం శేఖర్, నవీన్, భార్గవ్, నవీన్ కుమార్,మధు,వంశీ,కదరయ్య, కాటమయ్య, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరం మండలంలో విషాద ఘటనలు

# బాధిత కుటుంబాలకు టిడిపి నాయకుల పరామర్శ

**ధర్మవరం, ఏప్రిల్ 14 (మనసులో మాట)..** ధర్మవరం మండలంలో చోటుచేసుకున్న రెండు విషాద ఘటనలు స్థానికంగా విషాదాన్ని నింపాయి.రావులచెరువు గ్రామానికి చెందిన సాకే ఎరుకల వెంకటప్ప అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకోగా, మల్లా కాల్వ గ్రామానికి చెందిన కురుబ యోగేంద్ర బైక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలపై స్పందించిన ధర్మవరం మండల టిడిపి నాయకులు చింతలపల్లి మహేష్ చౌదరి, విజయ సారథి, రాళ్లపల్లి షరీఫ్, పురుషోత్తం గౌడ్ లు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు, బాధిత కుటుంబాలకు చెరో రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు , ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాలి

**- జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు**




**నెల్లూరు బ్యూరో (మనసులో మాట ) ఏప్రిల్ 14:** సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ కృషి చేయడంతో పాటు, రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చందశేఖర్ రావు కొనియాడారు. డాక్టర్ బీ.అర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో అయన కల్పించిన హక్కులు మహిళలు, బలహీనవర్గాల ప్రజలందరికీ అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ పిఓసి కె.మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయికిరణ్ , వంశీ కృష్ణ,సాయి కృష్ణ , వసంత్, వీరమహిళ తులసి, లీగల్ సెల్ సుమన్,ఐటీ విభాగము శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**- గంగాధర నెల్లూరు నియోజకవర్గం సమన్వయకర్త కృపాలక్ష్మి**



**నెల్లూరు, ఏప్రిల్ 14 (మనసులో మాట):** సమాజంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య ద్వారానే అభివృద్ధి చెందుతారని భావించి ఉన్నత విద్యను అభ్యసించి ప్రపంచం లోనే అతిపెద్ద లిఖిత భారత రాజ్యాంగం రచించిన గొప్ప మేధావి ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త కృపాలక్ష్మి అన్నారు. శ్రీరంగరాజపురం మండలం కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం, మౌలిక వసతులు అర్హులైన ప్రతి కల్పించాలని ఉద్దేశంతో అనేక పోరాటాలు చేసి సాధించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (1891-1956) భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త , ఆర్థిక శాస్త్రవేత్త, మరియు దళిత నాయకుడు. అంటరానితనం, కుల వివక్షను ఎదిరించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. కొలంబియా, లండన్ విశ్వ విద్యాలయాలలో ఉన్నత విద్యనభ్యసించిన ఆయన, స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. నేటి యువతకు అంబేద్కర్ ఆశయాలను లక్ష్యాలను అందిపుచ్చుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలని, రాజకీయాల్లోనూ, ప్రభుత్వ ఉద్యోగుల్లోనూ, చట్టసభల్లో మహిళలు రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని, నాడు ఆయన వేసిన బీజం ... నేడు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే దిశగా ప్రయత్నించడం ఆనందంగా ఉందన్నారు. ఇదంతా అంబేద్కర్ దురదృష్టి వల్లనే సాధ్యమైందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం, లక్ష్యాలను దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందిపుచ్చుకొని ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రిమెంబర్, ప్రతి ఒక్కరికి పక్కా గృహం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, అర్హులైన ప్రతి ఒక్కరికి భూ పట్టా, ఎస్సీ ఎస్టీలను ఆర్థికంగా ,పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని రైతులు ప్రకటించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను అందుపుచ్చుకొని దళితులు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు హక్కులు సాధించుకోవడానికి ,అభివృద్ధి పరచడానికి రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, జిల్లా బూత్ కన్వీనర్ అధ్యక్షులు వెంకటేశులు రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సామ్రాజ్, మండల యూత్ అధ్యక్షులు జ్ఞానేందర్ రెడ్డి,రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి రజిని, మాజీ పంచాయతీల సంఘం అధ్యక్షుడు దిలీప్ రెడ్డి,నాయకులు బాబు, శేషాద్రి,మహేష్, అమృత రాజ్, ఉమాపతి, భూపతి రెడ్డి, చంద్రశేఖర్, సిద్దయ్య, రామచంద్ర యాదవ్, హరి రెడ్డి, రఘు, జయ, రామకృష్ణ, బాలాజీ, అల్లిముత్తు, యువరాజ్, నేతాజీ, ఆనంద్, సీనయ్య, ముత్తుగం, సుబ్రహ్మణ్యం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో

# అంబేద్కర్ 135వ జయంతి





**వెంకటగిరి ఏప్రిల్ 14 (మనసులో మాట) :** తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని క్రాస్ రోడ్డు నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ ప్రారంభం దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో పుట్టి నందుకు భారతీయులందరం గర్వించదగ్గ విధంగా నేడు ప్రపంచ దేశాలు ఆయన జయంతులను జరుపుకోవడం ఎంతో సంతోషదాయక మని నవజీవన్ స్వచ్ఛంద సంస్థ అధినేత సహదేవయ్య పేర్కొన్నారు. మనదేశంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కు ఆనాడు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించే దిశగా భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేపట్టి ముఖ్యంగా స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన మహానుభావుడు స్త్రీలు ముఖ్యంగా గుర్తుంచుకోవాలని తెలిపారు. ఏ ఒక్క కులానికి మతానికి కాకుండా అన్ని కుల మతాలకు ఆయన చేసిన సేవ వినలేనిది కార్మికులకు కర్షకులకు పది దినాలు 8 గంటల రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి. వెంకటగిరిలో 2004 నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం ప్రభుత్వం నుండి కోరి ఆనాటి నుండి నేటి వరకు ఈ స్థలంలో అనేక కార్యక్రమాలు చేస్తున్న ఈ స్థలం విషయంగా స్థానిక ఎమ్మెల్యే భవన నిర్మాణానికి సహకరిస్తామని తన వంతు కృషి చేస్తామని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. కానీ దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ దగ్గర ఫైల్ ఉన్న జిల్లా కలెక్టర్ కూడా ఎప్పటికీ స్పందించకపోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా సభ ముఖ్యంగా తెలియజేశారు, ఇకనైనా ప్రభుత్వం త్వరతగతిన అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టి బడుగు బలహీన వర్గాల కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా భవన నిర్మాణం చేపట్టాలని బహుజన తరఫున ఆయన తెలియజేశారు. అనంతరం ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ రంగ ప్రభుత్వ రంగ సంస్థల్లో రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు కల్పన జరుగుతుంటే నేడు ప్రభుత్వ రంగ సంస్థలను చేసే విధంగా ఈ ప్రభుత్వాలు ప్రైవేటీకరణను ఆహ్వానించడం సరికాదని దీనివలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ప్రభుత్వ ఉద్యోగాలు రిజర్వేషన్లు కోల్పోయే పరిస్థితి ఎదుర్కోవాల్సిన దుస్థితి రాబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో అందరం కొనసాగాలని మన పిల్లల భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్కరు చదువుకు ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసులుగా జ్ఞానాన్ని సంపాదించి సమాజంలో గొప్ప నాయకులుగా సమ సమాజ స్థాపనకు మన వంతు కృషి చేయాలని కోరారు. డాక్టర్ భీమ్ గోవిందరాజులు కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్తలు అర్టికల్చర్ అధినేత మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి నా దేశ గౌరవ ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడని ఆయనకు మనం ఎంత చేసినా రుణం తీర్చుకోలే మనీ తెలిపారు. తర్వాత అంబేద్కర్ వారసుడు జాన్ కుమారుడు అభినయ్ భారతదేశ రాజ్యాంగం పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం పట్ల అతను ప్రసంగించిన విధానాన్ని చూసి కృషి విజ్ఞాన కేంద్ర అంబాసిడర్ గా గోవిందరాజులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వారసులు ప్రజానాట్యమండలి పంజం ధనంజయ, మార్పు సంస్థ అధినేత చిగురుపాటి పవన్,తుపాకుల శ్రీనివాసులు, పందిటి పెద్దయ్య, వెంకటయ్య, డాక్టర్ తిరుపాల్ కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, సురేష్ మాల, దట్టం పెంచలయ్య, నాగరాజు, అధిక సంఖ్యలో మహిళలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మనసులో మాట



## ప్రజలందరికి అనేక హక్కులు కల్పించిన నాయకుడు అంబేద్కర్

**- ఎమ్మెల్యే పాశం**

**గూడూరు (మనసులో మాట ) ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీలకు మాత్రమే నాయకుడు కాదని ప్రజలందరికీ అనేక హక్కులు కల్పించారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు . గూడూరు పట్టణంలోని వాటర్ ట్యాంక్ వద్ద అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీల్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ పాటలకు మహిళల కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అంబేద్కర్ చిత్రపటాలను అందజేశారు దివ్యాంగులకు వీల్ చైర్ మరియు వాకింగ్ స్టిక్స్ పంపిణీ చేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేగురు రాజా అంబేద్కర్ జయంతిని ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్ల ఎంతోమంది అన్నగారిన వర్గాలు ఉన్నత స్థాయికి ఎదిగారని ఇంకా కొన్ని ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,వేగూరు రాజేంద్ర .గోపాల్ ,వసంత్ కుమార్,రవికృష్ణ,శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు ,వైయస్సార్ ,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కు కృషి చేయాలి




**గూడూరు (మనసులో మాట ) ఏప్రిల్ 14:** దేశంలోని ప్రజలందరూ అభివృద్ధి చెందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గూడూరు రైల్వే స్టేషన్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు వెల్లడించారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్లో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉద్యోగులు కార్మికులు రైల్వే స్టేషన్ నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు నిరంతరం ఎండలో విధులు నిర్వహించే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్టేషన్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనదేశంలో ఉన్న పేద ప్రజలందరూ అభివృద్ధి చెందాలని ఎన్నో హక్కులు తీసుకువచ్చారని గుర్తు చేశారు ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండేందుకు ఆర్బిఐ వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు అ మహనీయుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో దాశరధి కృష్ణ ,వెంకటేశ్వర్లు, గోపి, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాలి

**- జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు**




**నెల్లూరు బ్యూరో (మనసులో మాట ) ఏప్రిల్ 14:** సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ కృషి చేయడంతో పాటు, రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చందశేఖర్ రావు కొనియాడారు. డాక్టర్ బీ.అర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో అయన కల్పించిన హక్కులు మహిళలు, బలహీనవర్గాల ప్రజలందరికీ అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ పిఓసి కె.మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయికిరణ్ , వంశీ కృష్ణ,సాయి కృష్ణ , వసంత్, వీరమహిళ తులసి, లీగల్ సెల్ సుమన్,ఐటీ విభాగము శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్‌కి ఘన నివాళులు

**- ఎమ్మెల్యే కురుగొండ్ల**



**వెంకటగిరి ఏప్రిల్ 14 (మనసులోని మాట):** ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి వేడుకలు తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని త్రిపుర సెంటర్లో భారత రాజ్యాంగ శిల్పి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు స్థానికంగా అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి ముఖ్య నాయకులు మాట్లాడుతూ... సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు, దళితులకు, మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో డా. అంబేద్కర్ చేసినపోరాటంమరువలేనిదని ఎమ్మెల్యే కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, యువత ఆయన జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే కురుగొండ్ల పిలుపునిచ్చారు.

కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే బాబాసాహెబ్ ఆశయమని, ఆ ఆశయ సాధన దిశగా ప్రస్తుత ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఉన్న ముందుచూపుతోనే నాడు హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని, అదే తరహాలో అమరావతినిఏకైకరాజధానిగా నిర్మించి తీరుతామని నాయకులు ఉద్ఘాటించారు.సింగపూర్ లాంటి దేశాలను మించి అమరావతిని బ్రహ్మాండంగా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి దార్శనికత అని వివరించారు. రాజధానిపై ఎలాంటి అనుమానాలకు తావులేదని, పార్లమెంటులో కూడా అమరావతే రాజధాని అని స్పష్టం చేశారని గుర్తు చేశారు.గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కనీసం పది రూపాయల పని కూడా చేయని దుస్థితి నుంచినేడు కూటమి ప్రభుత్వం అందరి సంక్షేమం మరియు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. బాబాసాహెబ్ ఆశయాలకు అనుగుణంగా వివక్ష లేని అభివృద్ధిని సాధిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు , వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం , మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పులుకులు రాజేశ్వరరావు,చేనేత డైరెక్టర్ శ్రీరామదాసు గంగాధరం, మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు , మాజీ పట్టణ అధ్యక్షులు మంకు ఆనంద్ , జిల్లా ఉపాధ్యక్షులు మగ్గం వెంకటాచలం, మచ్చులు వేణు, బాబు, జిల్లా కార్యదర్శి, పార్లమెంట్, నియోజకవర్గయాజ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నారి శేఖర్ , పట్టణ కమిటీ నాయకులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు దంపెల్ల రామకృష్ణయ్య, చెంచు కృష్ణయ్య, నాగభూషణం, భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ధర్మవరం, ఏప్రిల్ 14 (మనసులో మాట )..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఎమ్మార్పీఎస్, ఎస్సి జన సంఘం, బహుజన సమాజ్ పార్టీ, ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో మహా ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ కార్యక్రమానికి ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేసగల వెంకటేష్, బీఎస్పీ పార్టీ సాకే వినయ్, మరియు కుల సంఘాలు అన్ని కలిసి గాంధీ సర్కిల్ వద్ద నుండి ర్యాలీ ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్ కళాజాతి సర్కిల్ మీదుగా కాలేజ్ సర్కిల్ వరకు ఈ మహా ర్యాలీ నిర్వహించారు అనంతరం కళా జ్యోతి సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమం ధర్మవరం పట్టణంలో ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము “సమానత్వం సాధిద్దాం”, “చదువుపోరాడుసంఘటితమవ్వాలి”, “జాతి కాదు మానవత్వమే గొప్పది”, “అంబేద్కర్ పేరు ఒక వ్యక్తి కాదు, అది ఒక విప్లవం” సమాన హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా నిలవాలని, అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని అని అన్నారు. ఈ మహా ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క కుల సంఘానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ జన సంఘం, బీఎస్పీ పార్టీ, పలు కుల సంఘాలు పాల్గొన్నారు.